## ఈవీఎం, వీవీప్యాట్ల ర్యాండమైజేషన్ పూర్తి

- ఎన్నికల పరిశీలకుడు బీపీ చౌహాన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు బీపీ చౌహాన్

మక్తల్‌టౌన్,నవంబర్18: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈవీఎం, వీవీప్యాట్‌ల రెండో దశ ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు ఎన్నికల పరిశీలకుడు బీపీ చౌహన్ అన్నారు. శనివారం మక్తల్ రిటర్నింగ్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ యూనిట్ కంట్రోల్, వీవీప్యాట్ ఆన్‌లైన్ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో 284 పోలింగ్ కేంద్రాలకుగాను 355 బ్యాలెట్ యూనిట్లు, 355 కంట్రోల్ యూనిట్లు, 397 వీవీప్యాట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. 30న జరిగే ఎన్ని కలను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్ట, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా పాఠశాల తనిఖీ

మాగనూరు, నవంబర్ 18: మండలంలోని కస్తూర్బా పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి మహ్మద్ అబ్దుల్ గని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలని, పదో తరగతి పరీక్షల్లో కస్తూర్బా పాఠశాల నుంచి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల స్థితిగతులను ఎస్ఓ రాధిక, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, తాగునీటి సంపును పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థినుల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సీఎంవో రాజేందర్ పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత




స్వాధీనం చేసుకున్న నగదును చూపిస్తున్న పోలీసులు

కృష్ణ, నవంబర్ 18 : రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద శనివారం చేపట్టిన వాహనాల తనిఖీలో రూ.3.30 లక్షలు పట్టుకున్నట్లు ఎసై విజయ్‌కుమార్ తెలిపారు. చేగుంట బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద రాయిచూర్ నుంచి గుర్మిట్కల్‌కు చెందిన భీంరెడ్డి డీసీఎంలో తరలిస్తున్న రూ.1,20,000లు, మరో వ్యక్తి వాహనంలో రూ.1,10,000లను తరలిస్తుండగా స్వాధీనపరుచుకొని నగదును సీజ్ చేసి నారయణపేట జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లోఎస్ఎస్‌బి బృందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఊట్కూర్, నవంబర్ 18: మండలంలోని నిడుగుర్తి యూపీఎస్ విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే వైద్యులు రామకృష్ణ, సంతోషిని విద్యార్థులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సదర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటప్ప, సలాం, సునీత, సుజాత, లియాఖత్‌అలీ, ఆంజేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన కురుమ సంఘం నాయకులు



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కురుమ సంఘం నాయకులు

మక్తల్‌టౌన్, నవంబర్18: కురుమ యాదవుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిదని ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కుల వృత్తుల వారందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వా నిదేనన్నారు. కురుమ యాదవులకు గొర్రెలు అందజేసిం దన్నా రు. ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయలేదని, ఎన్నికలు ముగిసిన వెంటనే కుర్వ సోధరులకు గొర్రెల యునిట్లను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ఎన్నికల సమయంలో ప్రజలను ఆగం చేయడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వచ్చాయని, వారి ప్రలోభాలకు గురికాకుండా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి, అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరారు. మళ్లీ అధికారంలోకి వస్తే సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అన్ని పథకాలు అమలు చేస్తారన్నారు. 500మందికి పైగా యాదవ సోదరులు బీఆర్ ఎస్‌లో చేరడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, భూత్పూర్ సర్పంచ్ కుర్వ హన్మంతు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఆశిరెడ్డి, వీరేశ్వర్‌రెడ్డి, ఎల్లాలింగ, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, కుర్వసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిట్టెంకు కృతజ్ఞతలు తెలుపుతున్న రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు

### అభివృద్ధిలో ముందుంటా..

ఆత్మకూరు, నవంబర్ 18: ఆత్మకూరు పట్టణ అభివృద్ధిలో ముందుంటానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి ప్రతినిధులు కుర్ని రవికాంత్, ఆనంద్ శనివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్‌లో నిర్వహించిన ఎన్నికల ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేత ఎమ్మెల్యే చిట్టెం ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు హామీని ప్రకటింప జేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# కాంగ్రెస్ పార్టీని నమ్మితే కల్లోలమే

- బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మక్తల్ టౌన్, నవంబర్ 18: కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే ప్రజలు కల్లోలం కావాల్సిందేనని మక్తల్ ఎంపీపీ వనజమ్మ అన్నారు. శనివారం ఆమె బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా మండలంలోని పసుపుల, పంచదేవ్ పడ్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 70 ఏండ్ల కాంగ్రెస్ పాల న లో ఆగమైన తెలంగాణను పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేసి దేశంలో అగ్రగామిగా నిలిపితే మళ్లీ 70 ఏండ్లు వెనక్కి నెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయ త్నిస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మె ల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పసుపుల సర్పంచ్ దత్తప్ప, పంచదేవ్ పాడ్ సర్పంచ్ కల్పన, బీఆర్ఎస్ నాయకులు కృష్ణ, ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మక్తల్ మున్సి పాలిటీలో శనివారం 3వ వార్డు కౌన్సిలర్ రాములు తో పాటు బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు మారుతి, కర్రెం కృష్ణ, జుట్ల సాగర్, శివారెడ్డి, రాజు, సాధిక్, నర్సిములు, శివ తదితరులు ఉన్నారు.

### అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట

ఊట్కూర్, నవంబర్ 18: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని సర్పంచుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓబ్లాపూర్, పగిడిమర్రి, వల్లంపల్లిలో చిట్టెంకు మద్దతుగా కార్యకర్తలు ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరదీపికలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వెంకటే శ్‌గౌడ్, మోహన్ రెడ్డి, హన్మంతు, జాఫర్, భీంరెడ్డి, రాముగౌడ్, వడ్ల మోనప్ప, మన్నె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### అమరచింతలో..

అమరచింత, నవంబర్ 18: పట్టణంలోని 4,5వ వార్డుల్లోని దళితవాడల్లో శనివారం కౌన్సిలర్లు సింధూవిజయ్, లేనిన్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజ్టాతో గెలిపించాలంటూ విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పెద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### కృష్ణలో..

కృష్ణ, నవంబర్ 18 : మండలలోని గుడెబల్లూర్ గ్రామ పంచాయతీ టైరోడ్ వాసునగర్‌లో సర్పంచ్ మహదేవమ్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గజ్జి ఆంనేయులు, అమరేశ్, శివరాజ్‌పాటిల్, తిమ్మప్ప, వెంకటేశ్, కిష్టప్ప, వెంకటేశ్, శంక్రప్ప, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మాగనూర్‌లో..

మాగనూర్, నవంబర్ 18: మండలంలోని కొత్తపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి సీఎం కేసిఆర్ పదేండ్లలో చేసిన అభివృద్ధి, చేయబోయో అభివృద్ధి పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి చిట్టెం రామ్మన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మక్తల్ మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఊట్కూర్‌లో ..



కృష్ణ మండలంలో ..